స్పెషల్‌లో...

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

యాదాద్రి భువనగిరి

బుధవారం ● 9 ఆగస్టు 2017

ఆరుగాలం శ్రమించే రైతన్నకు అడుగడుగునా కష్టాలే. అయితే అతివృష్టి, లేదంటే అనావృష్టి. అన్నింటిని నిలదొక్కుకొని పంట పండిస్తే ఆశించిన స్థాయిలో దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. అప్పుల పాలై ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన రైతుల్లో ఆశలు కలిగిస్తున్నాయి. కేసీఆర్ ప్రకటించిన రైతు సంఘాలు, పెట్టుబడికి ఏడాదికి రూ.8000 సాయం, పంట కాలనీలు, భూ రికార్డుల నిర్వహణ, కొత్త పాస్ పుస్తకాలు తదితర కార్యక్రమాలు కార్యరూపం దాల్చితే రైతులకు అనేక ప్రయోజనాలు కలుగనున్నాయి.

(చౌటుప్పల్)

సాగుకు సాయం

- గ్రామాల్లో ఇక రైతు సంఘాలు ●
- పెట్టుబడులకు ప్రత్యేకంగా నిధులు ●
- వివరాల సేకరణకు రిసోర్స్ పర్సన్ల ఎంపిక ●



వివరాలు 6లో...



ప్రభుత్వ విద్యకు జై

- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య
- ఉచిత అడ్మిషన్లు, పుస్తకాలు..
- ఫలించిన ప్రభుత్వ వ్యూహం
- కళాశాలలను వేధిస్తున్న అధ్యాపకుల కొరత

ప్రభుత్వ విద్యపై విద్యార్థులు మక్కువ చూపుతున్నారు. పాఠశాలల మాదిరిగానే జూనియర్ కళాశాలలకు కూడా ప్రభుత్వం ప్రకటించిన ఉచిత అడ్మిషన్లు, పుస్తకాల సరఫరా తదితర అంశాల ప్రభావం ఉమ్మడి జిల్లాలో స్పష్టంగా కనిపించింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1432 మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరడమే ఇందుకు నిదర్శనం.

8



7లో...

ఆర్టీసీకి కలిసొచ్చిన రాఖీ

- నల్లగొండ డివిజన్‌కు రూ.15 లక్షల ఆదాయం
- సూర్యాపేట డివిజన్‌కు రూ.13 లక్షలు

నిరంకుశ పాలనను

అంతమొందించాలి

ఏఐసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్

రిజర్వ్‌డ్ సెగ్మెంట్ల కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ, ముగ్గురికి గాయాలు



6లో...

8లో...

యాదాద్రిలో శాస్త్రోక్తంగా

సంప్రోక్షణ పూజలు

ఉదయం 9 గంటల నుంచి స్వామి దర్శనాలు



బాలాలయంలో సంప్రోక్షణ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వ్యవసాయం జూదంగా మారింది. ఒక ఏడాది అతివృష్టి.. మరో ఏడాది అనావృష్టితో రైతు కుదేలవుతున్నాడు. ఆరుగాలం కష్టపడి పండిస్తే పంటకు గిట్టుబాటు ధర లేక రోజురోజుకు బక్కచిక్కి పోతున్నాడు. ఈ ఏడాది తెల్ల బంగారానికి తెగుళ్లు సోకడంతో దిగాలుతో ఉన్నాడు. పైరు ఆరంభ దశలోనే కష్టాలు చుట్టుముట్టడంతో కోలుకోలేక పోతున్నాడు.

- చౌటుప్పల్ టౌన్



తెగుళ్ల కాటు

తెల్లబోతున్న పత్తి రైతు

ఇటీవల అంతంత మాత్రమే కురిసిన వర్షాలకు దుబ్బ భూములలో తేమ సన్నగిల్లింది. దీంతో పత్తి పైర్లు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. అక్కడక్కడ పత్తి మొక్కలు వాడుముఖం పట్టాయి. దట్టించి కొడుతున్న ఎండలు కొద్ది రోజులు ఇలానే ఉంటే పత్తి చేతికి దక్కని పరిస్థితి ఉంది. .ఒకవైపు వర్షాభావం.. మరో వైపు తెగుళ్ల రైతుని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తెగుళ్ల మరో పక్క అనావృష్టి పరిస్థితులు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. లక్షలు వెచ్చించి సాగు చేసినా పత్తి గిట్టుబాటు అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. అయినా రైతులు పత్తిపై కొండంత ఆశతో కొంతైనా దిగుబడి వస్తుందని పురుగు నివారణ మందులను పిచికారి చేయడంలో రైతులు నిమగ్నమయ్యారు. పత్తిచేనుకు ప్రధానంగా రసంపీల్చే పురుగులు, ఆకుమచ్చతెగులు, వేరుకుళ్ల తెగుళ్ల సోకుతున్నాయి. పైరు పూతకు వస్తున్న దశతో పత్తిపైరుకి తెగుళ్ల సోకడంతో రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ఈ తెగుళ్లను ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది. మండలంలో సమారు 30 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు అంచనా. గ్రామాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది పత్తిసాగు విస్తీర్ణంపై వివరాలను సేకరిస్తున్నారు.





వాతావరణ మార్పుతో తెగుళ్లు..



వాతావరణంలో వచ్చే మార్పులతో పత్తి పైర్లకు తెగుళ్ల సోకుతాయి. .ఒక వేరు కుళ్ల తెగులు మాత్రం నేల స్వభావాన్ని బట్టి సోకుతుంది. ఈ సకాలంలో మందులు పిచికారి చేసి ఈ తెగుళ్లను నివారించవచ్చు. తెగుళ్ల నివారణ మందులను తగిన మోతాదులో పిచికారి చేయాలి. వ్యవసాయ శాఖ సిబ్బంది సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు తీసుకోవడం మంచిది. రెండు, మూడు రోజులలో వర్షం కురిస్తే పత్తి పంటకు ఎంతో మేలు జరుగుతుంది.

- చల్లా అనురాధారెడ్డి, మండల వ్యవసాయ అధికారి, చౌటుప్పల్

వేరుకుళ్ల తెగులు..

అర్ధాంతరంగా పత్తి మొక్క పూర్తిగా ఎండిపోవడం ఈ తెగులు ముఖ్య లక్షణం. మొక్కలోని అన్ని ఆకులుపై నుంచి కింది వరకు వడలి వేలాడుతుంటాయి.ఒక్క రోజులోనే మొక్క అర్ధాంతరంగా చచ్చిపోతుంది.

నివారణ: 30 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్‌ను లీటర్ నీటిలో కలిపి పాదులలో పత్తిమొక్క వేర్లు, మట్టి తడిసే విధంగా పోయాలి. 10 రోజుల తరువాత ఒక గ్రాము కార్బండజిమ్‌ను లీటర్ నీటిలో కలిపి పాదులలో మొక్క వేర్ల వద్ద పోయాలి.



ఆకు మచ్చ తెగులు..

పత్తి మొక్కల ఎదుగుదశలో ఆకులపై నీటిమచ్చలు కోణాకారంలో ఏర్పడి, తర్వాత నల్లగా మారితే వాటిని బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు అంటారు. ఆకుల పైభాగాన గుండ్రని గోధుమ రంగుతో కూడిన వలయాకారపు మచ్చలు ఏర్పడితే వాటిని ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు అంటారు.

నివారణ: కాపర్ ఆక్సిక్లోరైడ్ 600 గ్రాములు, ప్లాంటో మైసిన్ 60 గ్రాములు కలిపి ఎకరానికి 200 లీటర్ల వంతున మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి.



సూక్ష్మ ధాతువుల లోపాలు.

మెగ్నీషియం సల్ఫేట్ : పత్తి మెక్కల ముదురు ఆకులతో పాటు మధ్యన ఉండే ఆకులు ఎర్రబారితే మెగ్నీషియం లోపం ఉన్నట్లుగా గుర్తించాలి.

నివారణ: మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు 200 లీటర్ల నీటిలో రెండు కిలోల మెగ్నీషియం సల్ఫేట్‌ను కలిపి ఎకరం పత్తి పైరులో పిచికారి చేయాలి. పత్తి గింజలు విత్తిన 45రోజులకు ఒకసారి, తిరిగి 75 రోజులకు రెండవసారి ఈ ద్రావణాన్ని పిచికారి చేయాలి.

బోరాన్ లోపం...

సున్నం అధికంగా ఉండే నల్ల రేగడి భూములలో బోరాన్ లోపం కనిపిస్తుంది. ఈ లోపంతో కొత్తగా పెరిగే చివరి పత్తి మొగ్గలు దెబ్బతింటాయి. ఆకులు ముతకగా,దళసరిగా మారతాయి.

నివారణ: 200 లీటర్ల నీటిలో 200 గ్రాముల బోరాక్స్‌ను కలిపిన ద్రావణాన్ని ఎకరం పత్తి పైరులో పిచికారి చేయాలి. పత్తి గింజలను విత్తిన 60 రోజులకు ఒకసారి, తిరిగి 90 రోజులకు రెండోసారి ఈ ద్రావణాన్ని పిచికారి చేయాలి.

రసం పీల్చే పురుగులు..

పత్తి పైరులో ఆకు కింది భాగం ఎరుపు, గోధుమ రంగులో మెరుస్తుండడంతో పాటు ఆకు మందంగా మారితే తామర పురుగు సోకినట్లు గుర్తించాలి. ఆకు ఎరుపు రంగుకు వచ్చి డొప్పగా మారితే పచ్చదోమ ఆశించినట్టుగా భావించాలి.

నివారణ: ఎకరానికి మోనో క్రోటోఫాస్ 320 మిల్లీలీటర్లు, ఐదు రోజుల అనంతరం ఎసిఫేట్ 300 గ్రాములు పత్తి పైరుపై పిచికారి చేయాలి.




మన దేవాలయం

కోరిన కోర్కెలు తీర్చే సాయినాథుడు



భువనగిరిరూరల్: భువనగిరి మండలం బండసోమారం గ్రామంలోని సాయిబాబా ఆలయం మరో షిర్డీసాయిబాబా ఆలయాన్ని తలపిస్తూ భక్తుల పూజలు అందుకుంటోంది. 2002 సంవత్సరంలో గ్రామస్థులు దాతల సహకారంతో గ్రామ నడిబొడ్డున ఆలయాన్ని నిర్మించారు. అనతి కాలంలోనే ఈ దేవాలయం ఎంతోప్రాముఖ్యం పొందింది. ఈఆలయంలో పూజలు నిర్వహిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. నిత్యపూజలతో పాటు ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.గురు పౌర్ణమి,దసరాకు పూజలు చేయడంతో పాటు ఫిబ్రవరి 21నిఆలయ ఆవిర్భావ దినోత్సవంగా పాటిస్తారు. ఈ వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

ఆలయానికి ఎంతో విశిష్టత..



భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా ఈ దేవాలయానికి ఎంతో విశిష్టత ఉంది. గురుపౌర్ణమి, దసరా రోజున ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తాం.

- వలందాసు రాములు, పూజారి

సీపీఎస్ విధానంతో నష్టం



భువనగిరిరూరల్: కంట్రీబ్యూషన్ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పెన్షన్ ఫండ్ రెగ్యులెటరీ అండ్ డెవలప్ మెంట్ ఆథారిటి ద్వారా సీపీఎస్ విధానాన్ని ప్రభు త్వం 2004 జనవరి ఒకటో తేదీ నుంచి అమల్లోకి తీసుకువచ్చింది.

ఈ చట్టం ద్వారా 2004 సెప్టెంబర్ ఒకటో తేదీ తర్వాత నియమించిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రిటైర్డ్‌మెంట్ అయిన తర్వాత ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక సంబంధం ఉండదు. తమకు ఎంతో నష్టం కలుగజేసే ఈ చట్టాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు.

సీపీఎస్‌తో పెన్షన్ రాదు..



సీపీఎస్ విధానంతో రిటైర్డ్‌మెంట్ అనంతరం నెలనెలా పెన్షన్ రాదు. ఇతర ప్రయోజనం లభించదు. 35 సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉద్యోగుల కుటుంబాలు వృద్ధాప్యంలో రోడ్డునపడాల్సిన దుస్థితి ఉంది. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలి.

- పాశం కృష్ణమూర్తి, టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా

చికిత్స పొందుతూ ప్రైవేటు ఉపాధ్యాయురాలు మృతి

చౌటుప్పల్ రూరల్: కుటుంబ కలహాలతో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ ప్రైవేటు ఉపాధ్యాయురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా ఖానపూర్‌కు చెందిన పొలెపల్లి లలిత (26) చౌటుప్పల్‌లోని బ్రిలియంట్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తోంది. భర్త అస్టార్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొన్ని రోజుల నుంచి భర్తతో గొడవాలు జరుగుతున్నాయి. ఈ నెల 3న ఇంట్లో లలిత పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. లలితను హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. ఎస్ఐ సాయిలు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆలయ ఉద్యోగి మృతి



హన్మంతు మృతదేహం

యాదాద్రి టౌన్: రోడ్డు ప్రమాదంలో దేవస్థాన ఎలక్ట్రీషియన్ మృతి చెందిన సంఘటన యాదాద్రి రెండవ ఘాట్‌రోడ్‌లో మంగళవారం జరిగింది. 108 సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి దేవస్థానంలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న వడ్యా హన్మంతు(45) రెండవ ఘాట్ రోడ్‌లో కొండపైకి విధులు నిర్వహించేందుకు వెళుతుండగా కొండ కిందికి వస్తున్నఏపి 29 జెడ్- 978 నెంబరు గల ఆర్టీసి బస్సు ఘాట్‌రోడ్‌లో ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని 108 వాహనంలో పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు దేవస్థానంలో 22 సంవత్సరాలుగా ఎలక్ట్రీషన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కాగా, భువనగిరి ఏరియా ఆసుపత్రిలో దేవస్థాన ఈవో గీతారెడ్డి, ఇంజనీర్లు ఊడెపు రామారావు, మహిపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, ఏఈవో చంద్రశేఖర్, పర్యవేక్షకులు డి. సురేందర్ సందర్శించి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



అడ్డగూడూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు



బీబీనగర్‌లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

అడ్డగూడూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం అడ్డగూడూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. కాంట్రీబ్యూషన్ పింఛన్ పథకాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మెతుకు సైదులు, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మంతు డిమండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బి.సైదులు, వై.సైదులు, సోమేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, శ్యాంకుమార్, శ్రీనివాస్, రమేష్, శివాజి, త్రిమూర్తి, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్‌చేస్తూ ఐక్య ఉపాధ్యాయాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాత పెనషన్ విధానం అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల కు వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లింగ అరుణమ్మ, నర్సింహ, రంగయ్య, వీరభద్రం, వెంకటేశ్వర్ రెడ్డి, అకాడమిక్ సెల్ కన్వీనర్ లింగయ్య, బాలనర్సయ్య, వీరారెడ్డి, కొమురయ్య, శివనారాయణ, మోహన్ పాల్గొన్నారు.

తక్కువ వ్యయంతో ప్రాజెక్టుల డిజైన్లు రూపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీతారాములు

ఆలేరు: యాదాద్రి భువనగిరి జిల్లాకు సాగు నీరు అందించేందుకు చేపడుతున్న గంధమల్ల, బస్వాపూర్ ప్రాజెక్టులు తక్కువ వ్యయంతో డిజైన్లు రూపొందించి పనులు చేపట్టాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరులో జరిగిన పార్టీ జిల్లాస్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. 9.8టీఎంసీల సామర్థ్యంతో గంధమల్ల రిజర్వాయర్, 11.39 టీఎంసీల సామర్థ్యంతో బస్వాపూర్ ప్రాజెక్టులకు డిజైన్లు రూపొందించడంతో రైతులు భూములు కోల్పోయి నిరాశ్రయులవుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కఠిన నిర్ణయాల వల్ల రైతుల్లో తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని చెప్పారు. ప్రాజెక్టులకు, అభివృద్ధికి సీపీఎం వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం జరగకుండా ప్రాజెక్టులు చేపట్టాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు. ప్రభుత్వం మొండి వైఖరి, నియంత్రుత్వ పోకడలు మాని ప్రజాభిష్టం మేరకు ప్రాజెక్టుల డిజైన్ చేపట్టాలని సూచించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు, కొండ మడుగు నర్సింహ, బబ్బూరి పోశెట్టి, జూకంటి పౌల్, సత్తిరెడ్డి, పెంటయ్య, కృష్ణారెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రభుత్వ కృషి

మోత్కూరు: చేనేత కార్మికులకు సబ్సిడీపై నూలు ఇచ్చేందుకు, చేనేత వస్త్రాలను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ ఓర్సు లక్ష్మీపురుషోత్తం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన త్రిఫ్ట్ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. మోత్కూరు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్ది రాములు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల బకాయిలు పూర్తిగా మాఫీ చేయాలని, టెస్కో కొనుగోలు చేసే వస్త్రాలకు సరైన కూలీ చెల్లించాలని కోరారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మోత్కూరు ఇక్కత్ హాండ్లూమ్ క్లస్టర్ చైర్మన్ మంచె గోవర్ధన్, ఎంపీడీవో కె.వెంకటనర్సయ్య, సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, ఎంపీటీసీ జంగ శ్రీనివాస్, చుంచు లక్ష్మయ్య, పోచం నర్సయ్య, మేనేజర్ వేముల నర్సయ్య, ఈడీఈ పరమేశ్వర్, కూరపాటి రాములు, వంగరి యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆలయాలకు రాజకీయ రంగులు

అడ్డగూడూరు: మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గ్రామదేవతల ఆలయాలు రాజకీయరంగు పులుముకుంటున్నాయి. ఓ ఆలయానికి గులాబిరంగు వేయగా, మరో ఆలయానికి కాంగ్రెస్ రంగులు వేశారంటూ గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటున్నది. శ్రావణ మాసంలో బోనాల సందర్భంగా ముత్యాలమ్మ గ్రామ దేవత ఆలయానికి ఇటీవల ఓ దాత గులాబి రంగు వేయించారు. ఆలయానికి గులాబి రంగును గమనించిన కాంగ్రెస్ నాయకులు ఇదేమిటని టీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించగా తాము ఆ కలర్ వేయమని చెప్పలేదని, దాత యాదృచ్ఛికంగా వేయించారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు చెప్పినా కాంగ్రెస్ కార్యకర్తలు ఆ రంగు తొలగించాలంటూ సోమవారం గ్రామంలో ధర్నా చేశారు. ఇదిలా ఉండగా మంగళవారం ఎల్లమ్మ దేవతకు బోనాలు వెళ్లాల్సి ఉండగా మంగళవారం ఉదయం పనివారలు ఎల్లమ్మ దేవత ఆలయానికి సున్నం వేసి వెళ్లిపోయారు. ఆ తరువాత కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడకు వెల్లి ఆలయానికి కాంగ్రెస్ రంగులు వేశారు. తదనంతరం గ్రామ ప్రజలు యథావిధిగా ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకుని పండుగ జరుపుకున్నారు. మంగళవారం సాయంత్రం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మగాని నాగయ్య విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు కావాలని ప్రతి దానికి రాజకీయ రంగు పులుముతూ గ్రామంలో ఘర్షణలు సృషించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సున్నం వేసిన గుడికి కాంగ్రెస్ రంగు వేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. పండు గలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచిం చారు.

రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి



ఊషయ్య మృతదేహం

చౌటుప్పల్ రూరల్: మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడు. మండల కేంద్రానికి చెందిన మలిగే ఊషయ్య (60) కూర గాయలు కొనుగోలు చేసుకొని టీవీఎస్ బైక్‌పై వస్తుండగా తంగడపల్లి చౌరస్తా వద్ద టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఊషయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. ఎస్ఐ సాయిలు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ మండల సమావేశం నేడు

మోత్కూరు: మండల బీజేపీ కార్యకర్తల విస్తృత సమావేశం మండలంలోని వివేకానంద విద్యామందిర్‌లో బుధవారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గౌర్ శ్రీనివాస్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర దళితమోర్చా అధ్యక్షుడు వేముల అశోక్ హాజరౌతారని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో పాడిగేదె మృతి

భువనగిరి క్రైం: పట్టణంలోని సింగన్న గూడెం చౌరస్తావద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాడిగేదె మృతి చెందింది. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రాంనగర్‌కు చెందిన ఓ రైతుకు చెందిన పాడి గేదె వ్యవసాయక్షేత్రం నుంచి రోడ్డు దాటుతుండగా పట్టణంలోని సింగన్న గూడెం చౌరస్తా వద్ద హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టవైపు వెళ్తున్న గుర్తుతెలియని ట్యాక్సి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పాడిగేదె అక్కడికక్కడే మృతి చెందింది.

డ్రంకెన్‌డ్రైవ్‌లో జరిమాన, జైలు శిక్ష

భువనగిరి క్రైం: వారం రోజులుగా నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ 24 మందిని మంగళవారం భువనగిరి కోర్టులో హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో తొమ్మిది మందికి 24 గంటల జైలు శిక్ష రూ. 2 వేలజరిమానా, మిగతా పదహారు మందికి రూ.2 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలకేంద్రంలో ఎల్లమ్మ దేవతకు మంగళవారం సాయంత్రం ఘనంగా బోనాలు సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు అలంకరించి డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.


బోనాలు తీసుకెళుతున్న మహిళలు

పరిహారంకోసం ధర్నా

తుర్కపల్లి: కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వ నిర్మాణపనుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులు పరిహారంకోసం మంగళవారం మండలకేంద్రంలోని భువనగిరి-గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రహదారిపై ధర్నా నిర్వహించారు. వ్యవసాయ భూముల్లో కాల్వ నిర్మాణం చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. భూములు పోయాయి, పంటలు పోయాయి మేమంతా రోడ్డున పడ్డాం అని ఆందోళన వ్యక్తం చేశారు. భూమికి భూమైనా ఇవ్వాలి, లేదంటే ప్రస్తుత మార్కెట్ ప్రకారం ఎకరాకు రూ.15లక్షల చెల్లించాలని డిమాండ్‌చేశారు. అనంతరం రైతులు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. తమకు పరిహారం అందేలా చూడాలని తహసీల్దార్ నాలగక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, సీపీఎం జిల్లానేత మంగ నర్సింహులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచ్చునాయక్, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, నాయకులు బోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోరెడ్డి నర్సింహరెడ్డి, పెద్దాకుల బలరాం, వగ్గు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న నిర్వాసితులు


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మం దుల లింగస్వామి మట్లాడుతూ ఎస్సీ వర్గీక రణకోసం గత 23 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి కె.నర్సింహ, అధికార ప్రతినిధి కూరెళ్ల సైదులు, వివిధ గ్రామశాఖల అధ్యక్షులు పి.జ్ఞానేశ్వర్, ఎన్.పాపయ్య, సిహెచ్.నర్సయ్య, ఎ.రాములు, కె.నర్సయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ తనిఖీ

రాజాపేట: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ రవినాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సాదాబైనామాలు, భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఐదు గ్రామాలను భూ సమస్యలులేని గ్రామాలుగా తీర్చిదిద్దామని, 56 గ్రామాలను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో రెవెన్యూ పరంగా 80వేల మొక్కలను నాటాలనే లక్ష్యం కాగా 23వేల మొక్కలను నాటినట్లు తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా రికార్డులను సరి చేస్తున్నామని, చర్యలు తీసుకుంటునామన్నారు. ప్రతీఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మూర్తి, శివగణేశ్, ఆర్ఐ సంతోష్‌కుమార్, వీఆర్వోలు లింగయ్య, లింగస్వామి, నరేశ్, పద్మ, రాంచంద్రం, ఇస్తారి, స్వామి తదితరులు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న జేసీ రవినాయక్

సామాజిక సేవకు అంకితం : కల్లూరి

యాదాద్రి టౌన్: తన జీవితం సామాజిక సేవకు అంకితం అని తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీన ర్ కల్లూరి రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం గుట్టలో సింహద్వారం, యాదగిరిపల్లి, కొత్తగుండ్లపల్లి గ్రామాల్లో వేర్వేరుగా అభిమానుల మధ్య కేక్ కట్‌చేసి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో అభిమానులు, సమితి సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా రాజాపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం, ఆలేరులో రాంచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.


కేక్ కట్‌చేస్తున్న రాంచంద్రారెడ్డి

పీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలి

మోటకొండూర్: రాష్ట్రం ఏర్పడిన తర్వా త ఉద్యోగులకు ఎలాంటి కష్టాలు ఉండవని, ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పి సీఎం కేసీఆర్ ఉద్యోగుల పట్ల సవతితల్లి ప్రేమ చూ పుతున్నారని, వెంటనే తెలంగాణాలో మొద టి పీఆర్‌ఎసీ కమిటీని ఏర్పాటు చేయాలని పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు గంధమల్ల విశ్వరూపం డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యూఎస్‌టీఎస్ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను వెంటనే రద్దు చేయాలని పీఈటీ, పండిత్ పోస్టుల పదోన్నతుల ప్రక్రి య చేపట్టాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో ఉపాధ్యాయులు బాల సుబ్రహ్మ ణ్యం, విద్యాసాగర్, సత్యనారాయణ, వినోద్ కుమార్, రమాదేవి, పద్మావతి ఉన్నారు.

నేడు ఆలేరులో చేనేత కార్మికుల సదస్సు

ఆలేరు: చేనేత అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై చేనేత కార్మికులకు అవగాహన కల్పించేందుకు బుధవారం ఆలేరులో నియోజకవర్గస్థాయి చేనేత కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు స్థానిక చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు మంగళవారం విలేకరులతో చెప్పారు. స్థానిక పాలశీతలీకరణ కేంద్రంలో ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే సునీతా మహేందర్‌రెడ్డి, కలెక్టర్ అనితారామచంద్రన్, చేనేత జౌలి శాఖ ఏడీ పద్మ హాజరవుతున్నారని తెలిపారు. చేనేత కార్మికులు సకాలంలో సదస్సుకు హాజరు కావాలని కోరారు.

రఘునాథ్‌పూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

రాజాపేట: రాజాపేట మండలం రఘునాథ్‌పూర్ గ్రామంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ తీశారు. తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించి తల్లిపాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్, ఎంపీటీసీ రాములమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు జ్యోతి పాల్గొన్నారు.

మర్రికుంటతండాను గొల్లగూడెం పంచాయతీలోనే ఉంచాలి

తుర్కపల్లి: ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న రామోజీనాయక్ తండాలో మర్రికుంటతండాను కలపొద్దని కోరుతూ మంగళవారం కలెక్టర్ అనితారామచ ంద్రన్‌కుతండా వాసులు వినతిపత్రం అందజేశారు. తమ తండాను ప్రస్తుతం ఉన్న గొల్లగూడెం గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలని, కిలోమీటర్ దూరంలో ఉన్న గొల్లగూడెం గ్రామ పంచాయతీనుంచి తమ తండాను తొలగించి 4.5 కిలోమీటర్ దూరంలో ఉన్న రామోజి నాయక్‌తండాలో కలపడం సమంజసం కాదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

పత్తిపంట పరిశీలన

మోటకొండూర్: మండల పరిధిలోని సికిందర్‌నగర్ గ్రామంలో పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సు జాత పరిశీలించారు. సోమవారం భారీ ఎ త్తున కురిసిన వర్షాలతో పత్తి మొక్కలు ప చ్చబడ్డాయని, వర్షాలతోనే పత్తి రైతులు లా భాలు గడిస్తారన్నారు. పంటలను పరిశీలిం చిన వారిలో టీఆర్ఎస్‌నేత నర్సింహరావు, చంద్రారెడ్డి, సత్యనారాయణ, అంజయ్య, అమ రేశ్, యాదయ్య తదితరులున్నారు.


పంటను పరిశీలిస్తున్న దృశ్యం

వ్యవసాయానికి 12 గంటల కరెంట్ ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం): వ్యవసాయానికి ఇస్తు న్న 24 గంటల కరెంట్‌ను తగ్గించి 12 గంటలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొం తిరి శ్రీధర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వడంతో ప్రాజెక్టులు, కా ల్వలు లేని ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడు గంటి పోవడంతోపాటు విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయన్నారు. మండలంలో అసం పూర్తిగా ఆగిపోయిన బునాదిగాని కాల్వను పూర్తిచేసి సాగునీరు అందించాలన్నారు. పంట లకు ప్రధానమంత్రి ఫసల్‌బీమా చేయించడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు ల్లో అవగాహన కల్పించి వర్షాధారిత పంటలకు బీమా చేయించాలని కోరారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాషాయజెండా ఎగుర వేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దం తూరి సత్తయ్య, కార్యదర్శి బొబ్బల ఇంద్రారెడ్డి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు బొట్టు అబ్బయ్య, బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బండారు సత్యనారాయణ, మత్స్యాచారి, లోడి వెంకటయ్య, మద్దెల బాలనర్సింహ, శ్రీహరి, పరశురాములు, మల్లారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

యాదాద్రి టౌన్: యాదాద్రి టెంపుల్ డెవ లప్‌మెంట్ అథారిటీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని యాదగిరి గార్డె న్‌లో రచ్చ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రజలకు కార్యక ర్తలు అవగాహన కల్పించాలన్నారు. సమావే శంలో రాఘవుల నరేందర్, లెంకలపల్లి శ్రీనివాస్, గుండ్లపల్లి సత్యం, రంగ సత్యం, కళ్లెం శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ28, సొరకాయ30, టమాట40, చిక్కుడు46, క్యాప్సికం46, మిర్చి(సన్న)48, మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ24, బెండ24, దొండ30, పొట్లకాయ30, చామ గడ్డ30, బీర36, కాకర36, ఆలుగడ్డ16, వం కాయ24, బీట్‌రూట్25, గోకర30, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-18, ఎర్రవి-18.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎంపీపీ

భువనగిరి రూరల్: మహిళలకు శ్రీనిధి ద్వారా పాడిగేదెలు, గిరిరాజ కోళ్ల పంపిణీ చేస్తామని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని భువనగిరి ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు సంఘంలో అర్హత ఉన్న ఇద్దరికి గేదెల కొనుగోలు కోసం రూ.50వేలు, వెయ్యి యూనిట్ల గిరిరాజ కోళ్ల మంజూరు చేస్తామన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా హిందూ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఎం.శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో మగ్బుల్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు

ఎండగట్టాలి

భువనగిరి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి శివారులో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దళితులు, బడుగు, బలహీన వర్గాలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోట స్వామి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నానం కృష్ణ గౌడ్, నాయకులు చిక్కుల వెంకటేశ్, సాబన్‌కార్ వెంకటేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనిల్ కుమార్ రెడ్డి

సమస్యలతో సహవాసం

● బీబీనగర్ ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయాలు కరువు ● ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

బీబీనగర్: బీబీనగర్ ఇందిరమ్మ కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. జీవనం కొనసాగించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలులేక ఇక్కడ నివాసముంటున్న కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత టీడీపీ హయాంలో పట్టణంలో ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు పట్టణ శివారులోని ముగ్దుంపల్లి రోడ్డులో సుమారు 400 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. కాగా కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ పథకం ద్వారా నిధులు మంజూరు చేయడంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టారు. సరైన సౌకర్యాలు సమకూరకపోయినా తప్పని పరిస్థితుల్లో సుమారు 200కుటుంబాలకు పైగా ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో ప్రజల సౌకర్యార్థం కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం, ఇటు పంచాయతీ పాలకవర్గం పూర్తిగా విఫలమైందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సరైన అంతర్గత రోడ్లు, మురుగు కాల్వలు లేక, సరైన నీటి సదుపాయంలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. కాలనీలోని అంతర్గత రోడ్లతో పాటు ఆవాసాల మధ్య పరిసర ప్రాంతాల్లో చెట్లు, చేమలతో నిండి భయానకంగా కనిపిస్తుంది. రోడ్లవెంట పెరిగిన చెట్లు, అస్తవ్యస్త రోడ్ల కారణంగా రాత్రి వేళల్లో కాకుండా పగటిపూట కూడా నడవలేని దుస్థితి. డ్రైనేజీ లేక ఇళ్లనుంచి వచ్చే మురుగునీరు వీధులవెంట పారుతూ మురికికుంటలుగా తయారై పరిసరాలను కంపు కొట్టిస్తున్నాయి. కాలనీలో అంతర్గత రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణంతోపాటు నిరంతరం నీటి సరఫరా సదుపాయం కల్పించాలని ఎన్నో సార్లు అధికారుల దృష్టికి, పంచాయతీ పాలక వర్గం దృష్టికి తీసుకుపోయినా ఎవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



ఇందిరమ్మ కాలనీలో గత ఎనిమిదేళ్లగా నివాసముంటున్నాం. మౌలిక సదుపాయాలులేక ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యంగా అంతర్గత రోడ్లు, మురుగుకాల్వలతో అవస్థలు పడుతున్నాం. దోమలబెడద ఎక్కువైంది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

మడికంటి హైమావతి, కాలనీవాసి

పట్టించుకోవడం లేదు



కాలనీలో సదుపాయాలు కల్పించాలని పంచాయతీ పాలక వర్గానికి, స్థానిక ఎమ్మెల్యేకు అనేక సార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. సరైన రోడ్లు, మురుగు కాల్వలులేక ఇబ్బందులు పడుతున్నాం. సరైన వీధి దీపాలు లేక చీకట్లో మగ్గుతున్నాం.

చీరిక అయిలారెడ్డి , కాలనీవాసి

చేనేతకు చేయూతనిచ్చేందుకే బతుకమ్మ చీరలు



మాట్లాడుతున్న వెంకట్రావు

బీబీనగర్: చేనేత కార్మికులకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చేనేత చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందని డీఆర్‌డీవో పీడీ వెంకట్రావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరల పంపిణీ, శ్రీనిధి బ్యాంకుల రుణాలు, హరితహారం, ఎన్ఆర్ఈజీఎస్ పనులపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి, జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, వైస్ ఎంపీపీ లింగయ్య గౌడ్, ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఈవోపీఆర్డీ నాగవేణి, ఐకేపీఏపీఎం మల్లేశంతో పాటు సర్పంచ్‌లు , కార్యదర్శులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంకోసం ఉద్యమించాలి'

భువనగిరి టౌన్: ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ఉద్యమించాలని ఈ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన పట్టణ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, జిల్లా కార్యదర్శులు నీలం రమేశ్, కోళ్ళ భిక్షపతి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సీహెచ్ శ్రీధర్ పాల్గొన్నారు.

బీబీనగర్: ప్రజా సమస్యల పరిష్కారంకోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కర్నాటి ధనుంజయ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం బీబీనగర్‌లో జరిగిన బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రావుల సత్తయ్య, నాయకులు వెంపటి సుదర్శన్, ఉప్పలాచారి పాల్గొన్నారు.

తల్లిపాలు శ్రేయస్కరం : చైర్‌పర్సన్

భువనగిరి టౌన్: పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ పీడీ శారద, సీడీపీవో కామేశ్వరి, సూపర్‌వైజర్లు లక్ష్మీ, విజయలక్ష్మీ, జంగమ్మ, అంజమ్మ, శ్రీదేవి, యశోద, విజయరాణి, భారతి, ఊర్మిళ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ కమ్ ఓనర్ లబ్ధిదారుల సర్టిఫికెట్ల పరిశీలన

భువనగిరి టౌన్: జిల్లాలో డ్రైవర్ కమ్ ఓనర్ పథకానికి దరఖాస్తు చేసుకున్న బీసీ అభ్యర్థుల సర్టిఫికెట్ల మంగళవారం భువనగిరిలో పరిశీలించారు. 592మంది అభ్యర్థులకు 387 మంది హాజరయ్యారు. బీసీ సంక్షేమ అధికారి జీఎన్ఎస్ కుమారి, ఎస్సీ అధికారి రామారావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి మంగ్తానాయక్, మైనార్టీ అధికారి సత్యనారాయణ, కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగింది.

'సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి'

భువనగిరి టౌన్: అంతర్జాతీయంగా దేశానికి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రతీఒక్కరు సిద్ధంగా ఉండాలని వీహెచ్‌పీ జాతీయ ప్రధానకార్యదర్శి రాఘవులు అన్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన వీహెచ్‌పీ జిల్లా సమావేశంలో మాట్లాడారు. దేశాన్ని బలహీనపర్చేందుకు దేశంలోని అంతర్గత శత్రువులే కుట్ర పన్నుతున్నారన్నారు. భారత్‌ను అస్థిరపర్చేందుకు చైనా, పాకిస్తాన్ తదితర దేశాలు నిరంతరం ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితులు దేశ భవిష్యత్‌ను ప్రభావితం చేయనున్నాయన్నారు. చైనా ఉత్పత్తులను బహిష్కరించాలన్నారు. సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర సహకార్యదర్శి పుల్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ పరిషత్ సభను

జయప్రదం చేయాలి

కలెక్టరేట్: నల్లగొండలో ఈనెల 20న నిర్వహించే బ్రాహ్మణ పరిషత్ సభను జయప్రదం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌నేత చకిలం అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 9-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ జూలై30 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 22, సొరకాయ16, టమాట46, చిక్కుడు40, క్యాప్సికం36, గోకరకాయ28, మిర్చి (లావు)48, మిర్చి (సన్న)44, క్యారెట్50, క్యాబేజి10, బీన్స్40, బెండకాయ24, దొండకాయ22, పొట్లకాయ20, చామగడ్డ28, కాకరకాయ28, బీరకాయ26, ఆలుగడ్డ14, ఉల్లిగడ్డ14, కీర16, ఉల్లిపొరక14, వంకాయ22.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

'సైనికుల్లా పని చేయాలి'

భువనగిరి రూరల్: క్షేత్రస్థాయిలో పార్టీని అభివృద్ధి చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని అనాజీపురంలో నిర్వహించిన బీజేపీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని, సీఎం కేసీఆర్ మాయమాటలతో రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు మోసం చేస్తున్నారన్నారు. సమావేశంలో మట్ట ఆంజనేయులు, పంచెద్దుల బలరాం, జంగయ్య, ఉపేందర్ గౌడ్, నరేశ్ నాయక్, వినోద్, వెంకటేశ్ పాల్గొన్నారు.


'సీఎం వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి'

బీబీనగర్: సీఎం కేసీఆర్ ఇటీవల ప్రగతి భవన్‌లో కార్మిక సంఘాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్‌చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం తన స్థాయిని మరిచి కార్మిక సంఘాలు, వామపక్ష ప్రతిపక్షాలపై తన అక్కసు వెళ్లగక్కారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కండాడి దేవేందర్ రెడ్డి, బండారు శ్రీరాములు, వెంకటేశ్, హరి కృష్ణ, కుమార్, ఆంజనేయులు, మల్లేశం, ఎల్లా రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భువనగిరి టౌన్: ఉద్యోగ, కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం విఫలమయ్యారని ఆరోపిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు, మాయ కృష్ణ, కొండమడుగు రవి, పి సుధాకర్, మల్లేశం, ఎండి షరీఫ్, జమ్మయ్య పాల్గొన్నారు.



అన్నదాతకు.. ఆదరువు

- పెట్టుబడికి సోపానం
- ప్రత్యేకంగా నిధులు
- గ్రామాల్లో ఇక రైతు సంఘాలు
- వివరాల సేకరణకు రిసోర్స్ పర్సన్ల ఎంపిక

(చౌటుప్పల్)

అన్నదాతల కష్టాలు తీరేలా కన్పిస్తున్నాయి. రైతు సంఘాల ఏర్పాటు, పెట్టుబడికి సాయం, పంట కాలనీలు, భూరికార్డుల నిర్వహణ, కొత్త పాస్ పుస్తకాలు తదితర కార్యక్రమాల రూపకల్పనకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఇవన్ని కార్యరూపం దాల్చితే తమకు అంతో ఇంతో ఉపశమనం కలుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. పంటల సాగు మొదలు ధరల నిర్ణయం వరకు రైతులను సంఘటితం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రైతు సమగ్ర సర్వే ద్వారా ఒక అంచనాకు వచ్చిన అధికారులు రైతుల సంఖ్య, సాగు విస్తీర్ణం, పంటలసాగు తదితర వివరాలతో సమగ్రంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ముందుగా రైతుల వివరాలను కంప్యూటర్‌లో పొందుపరుస్తున్నారు.

ఏర్పాటు ఇలా..

జిల్లాలోని రెవెన్యూ గ్రామాల వారీగా ఒకటి చొప్పున రైతు సంఘం ఏర్పాటు చేయనున్నారు. యాద్రాది భువనగిరి జిల్లాలో 300 ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఇందులో భూమి ఉన్న రైతు సభ్యుడిగా ఉంటాడు. రైతు సంఘానికి ప్రాతినిధ్యం వహించేందుకు 11 మందితో గ్రామ రైతు సమన్వయ సమితిని ఏర్పాటుచేస్తారు. దీనిని ప్రభుత్వం నియమిస్తుంది. ఇందులో వ్యవసాయం చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా రైతులకు ప్రాధాన్యం కల్పిస్తారు. రైతుసంఘాలే రైతులతో బ్యాంక్ ఖాతాలు తెరిపించాలి. ఖాతా సంఖ్యను వ్యవసాయ అధికారికి ఇస్తే ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలో పెట్టుబడి సాయం జమచేస్తుంది.

మండల, జిల్లా సమాఖ్యల ఏర్పాటు

గ్రామరైతు సమన్వయ సమితి ఆధారంగా మండల సమితిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా మండల రైతు సమాఖ్యలు, వీటి సభ్యులతో జిల్లా రైతు సమాఖ్య, ఈసమాఖ్య సభ్యులతో రాష్ట్ర రైతు సమాఖ్య ఏర్పాటవుతుంది. ప్రతి సమాఖ్యకు సమన్వయ సమితిలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. పంటల ధరల విషయంలో రైతు సంఘాలు రానున్న రోజుల్లో కీలకం కానున్నాయి. ఏదైన పంటకు మార్కెట్‌లో ధర రాని పక్షంలో రాష్ట్ర రైతు సంఘం జోక్యం చేసుకొని నేరుగా పంటలు కొనుగోలుచేసే విధంగా చర్యలు తీసుకుంటుంది. ఇందుకు ప్రభుత్వం సంఘానికి రూ.500కోట్ల మూల నిధిని సమకూరుస్తుంది. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటిని పరిష్కరించుకునే దిశగా నేరుగా ఎంపిక చేసిన రైతులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. ఆ తర్వాత సంఘాల కార్యాచరణకు సంబంధించిన విధివిధానాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

భూముల లెక్క ఇక పక్కా

భూముల రికార్డులన్నింటినీ సక్రమంగా నిర్వహించేందుకు త్వరలో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివాదాల్లో ఉన్న భూములు ఎవరిది అనేది ఈ డ్రైవ్‌లో తేలుస్తారు. ప్రతి అంగుళం భూమికి ఖచ్చితమైన వివరాలు యాజమాన్యం నిర్వహిస్తారు. వీటి పై గ్రామరైతు సంఘాల సమక్షంలో విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకుంటారు. జిల్లాలో మొత్తం 62,589 మంది రైతులున్నారు. జిల్లాలో అధికారికంగా మొత్తం 1,59,549హెక్టార్ల భూమి ఉంది. అందులో పంటల సాగు విస్తీర్ణం 1,21,203హెక్టార్లు. సాగవుతున్న భూమి 1,02,288 హెక్టార్లు ఉంది. లెక్కలో ఉన్న భూమితోపాటు మిగిలిన భూమి ఎవరిదనేది తేల్చనున్నారు. కొంత మంది రైతులు కొంత భూమిని సాగు చేసుకుంటున్న రికార్డుల్లో వారి పేరున లేకపోవడంతో సమగ్ర సర్వేలో వారి పేర్లను నమోదు చేసుకోలేదు. ఇలాంటి వాటిని సరిచేసేందుకు అధికారులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. సరి చేసిన భూమి వివరాల ఆధారంగా రూ.8వేల పెట్టుబడి ఇచ్చే పథకం అమలు చేస్తారు.

భూ రికార్డుల నిర్వహణను ఇకనుంచి మరింత సరళతరం చేయనున్నారు. భూ క్రయ, విక్రయాలు, వారసత్వ మార్పులు, రిజిస్ట్రేషన్లను తహసీల్దార్లు గ్రామ రైతు సంఘాలకు కచ్చితంగా తెలియజేయాలి. వారికి తెలిపిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలి. నాలుగు పని దినాల్లో రిజిస్ట్రార్, 15రోజుల్లో మ్యుటేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. రైతులు ఏ అధికారిని కలిసే అవసరం లేకుండా నేరుగా పాస్ పుస్తకాలు రైతులకే అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.


మినీ లోకం



మీ పార్టీకే ఓటేశాం.. సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా తీసుకుంటాం సార్!

మంచి మాట

నీ వెనుక ఏముంది.. ముందేముంది.. అనేది నీకనవసరం.. నీలో ఏముంది అనేది ముఖ్యం



● వివేకానంద

సమస్యను ఉన్నతాధికారులకు

వివరిస్తా : ఆర్డీవో

యాదాద్రి టౌన్: ఆటో కార్మికుల సమస్యలను ఉన్నతాధికారులకు వివరించి పరిష్కరిస్తామని ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఏసీసీ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అఖిలపక్ష నాయకులు, ఆటో జేఏసీ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కొండపైకి నడిచే బస్సుల్లో ఒక బస్సును రద్దు చేస్తామని చెప్పారు. అందుకు అఖిలపక్షం నాయకులు, ఆటో జేఏసి నాయకులు అంగీకరించలేదు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదిలా ఉంటే అంతకు ముందు తమ సమస్యలు పరిష్కరించాలని ఆటో కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండ్రు శోభారాణి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, నాయకులు బీర్ల అయిలయ్య, రచ్చ శ్రీనివాస్, ఎంపీటీసీ వినోద్, పల్లెపాటి బాలయ్య, ఆకుల రాజేశ్, పెలిమెల్లి శ్రీధర్, ఆటో కార్మికులు రాజు, మన్సూర్‌పాషా, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

నిరంకుశ పాలనను అంతమొందించాలి

● ఏఐసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్ ● రిజర్వ్‌డ్ సెగ్మెంట్ల కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ ● పలువురికి గాయాలు



సమావేశంలో మాట్లాడుతున్నరవి, గాయపడిన వెంకటరమణ, జగన్‌లాల్‌నాయక్

భువనగిరి రూరల్: రాష్ట్రంలో నిరంకుశ పాలన రాజ్యమేలుతోందని.. ప్రజలు సరైన సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఏఐసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ అయిన నకిరేకల్, తుంగతుర్తి, దేవరకొండ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం భువనగిరి శివారులోని ఓ హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ సారథ్యంలో 2019 ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తూ సీఎం కేసీఆర్ నిజాం నిరంకుశ పాలనను మరిపిస్తున్నారన్నారు. ధర్నా చౌక్ ఎత్తివేత, నేరెళ్లలో దళితులు, బీసీలపై దాడులే నిదర్శనమన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను అంతమొందించేందుకు కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అరపల్లి మోహన్, డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్, ఎస్టీ సెల్ కన్వీనర్ జగన్‌లాల్ నాయక్, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, అద్దంకి దయాకర్, గుడిపాటి నర్సయ్య, గుంజ వెంకటనారాయణ, ఎడమ బాలకృష్ణ, పోత్నక్ ప్రమోద్ కుమార్, రావుల రాజు, గుంజ రేణుక, ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాల ముఖ్యుల సమావేశంలో దేవరకొండ నియోజకవర్గ నాయకుల మధ్య ఘర్షణ జరిగి ముగ్గురు గాయపడ్డారు. దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌లాల్ నాయక్, అదే నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీ భర్త, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంజ వెంకటనారాయణ మధ్య జరిగిన ఘర్షణలో వారి ఇద్దరితో పాటు నచ్చజెప్పడానికి వెళ్లిన ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ స్వల్పంగా గాయపడ్డారు. అయితే ఈ సమావేశ వేదికపైకి దేవరకొండకు చెందిన మాజీ జడ్పీటీసీ భర్త, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంజ వెంకటనారాయణను పిలవలేదు. దీంతో ఆగ్రహించిన ఆయన వేదిక మీద ఆసీనుడైన దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌లాల్ నాయక్‌పైకి తన చేతిలోని నీళ్లబాటిల్‌ను విసిరికొట్టాడు.

దీంతో ఆయన తలకు గాయమైంది. వెంటనే వేదిక మీదగల జగన్‌లాల్ నాయక్ వేదిక కింద కూర్చున్న గుంజ వెంకటనారాయణపైకి తన చేతిలోని టీకప్పును విసిరి కొట్టగా అది తలకు తగిలి రక్తస్రావమైంది. దీంతో ఒకేసారి ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు పరస్పరం ఘర్షణ పడ్డారు. వేదిక మీదనున్న ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ ఇరువర్గాలకు సర్దిచెప్పడానికి వెళ్లగా.. ఆయనకు కూడా స్వల్పంగా గాయాలు తగిలాయి. అనంతరం గాయపడ్డ వారిని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు.

సమావేశానికి హాజరైన మల్లు రవి, భిక్షమయ్యగౌడ్ తదితరులు ఇరువర్గాలతో సమావేశమై రాజీ కుదిర్చారు. సముద్రం వంటి కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి సంఘటనలు మామూలేనని, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు.. అవే సర్దుకుపోతాయని టీపీసీసీ అధ్యక్షుడు మల్లు రవి వ్యాఖ్యానించారు.

సమాచారం

అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యా పథకం దరఖాస్తులకు రేపు ఆఖరు

భువనగిరి రూరల్: విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసంకోసం ఎస్సీ విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యాపథకంలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఈనెల10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జె. రామారావు తెలిపారు. ఈ పథకంలో విదేశీ ప్రయాణ ఖర్చులు, వీసా, కళాశాల ఫీజులకోసం ప్రభుత్వం రూ.20లక్షల ఆర్థికసాయం అందిస్తుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆగస్టు 10వ తేదీలోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఆగస్టు 17న హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని సంచాలకులు, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

నేడు రేణుక ఎల్లమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

భువనగిరి టౌన్: భువనగిరి పట్టణ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి అలయంలో బుధవారం హుండీ లెక్కింపు జరుపుతున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే హుండీ లెక్కింపులో ఆసక్తిగల భక్తులు పాల్గొనాలని కోరారు.

ఇక భూ రికార్డులు పక్కాగా..



- గ్రామం యూనిట్‌గా సర్వేకు నిర్ణయం
- ప్రతి సెంట్ భూమిపై స్పష్టత కోసం కార్యాచరణ
- పూర్తి వివరాల సేకరణతో ఆన్‌లైన్‌లో నమోదు
- రికార్డుల ప్రక్షాళనతో తగ్గనున్న వివాదాలు
- పారదర్శకంగా భూముల క్రయ, విక్రయాలు
- సర్వే పూర్తయ్యాకే కొత్త పాస్ పుస్తకాలు

(నల్లగొండ)

సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఇటీవల రైతు సమగ్ర సర్వే పూర్తి చేసిన ప్రభుత్వం, అందుకు అనుబంధంగా భూ రికార్డులను సమగ్ర పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు నిర్ణయించింది. దానిలో భాగంగా జిల్లాల్లో భూముల రికార్డులన్నీ ప్రక్షాళించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అందుకు ప్రభుత్వం గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని త్వరలో సర్వే ప్రారంభించనుంది.

జిల్లాలోని భూముల నిగ్గు తేల్చడమే గాక వాటి వివరాలన్నింటినీ గ్రామ సభల్లో ప్రదర్శించాలని నిర్ణయించింది. భూముల క్రయ విక్రయాల్లో పారదర్శ తెచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ సర్వే కొనసాగనుంది. స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రత్యేక కార్యక్రమం చేపట్టనుంది. పట్టాదారు పాస్ పుస్తకాలు, పహాణీలు మరింత సరళంగా ఉండేందుకు మార్గదర్శకాలు విడుదల చేయనుంది. బ్యాంకు లావాదేవీల మాదిరిగానే భూ రికార్డుల నిర్వహణ కూడా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. భూ రికార్డులను ప్రక్షాళించడంతోపాటు భవిష్యత్‌లో లావాదేవీలు సరళంగా నిర్వహించేందుకు వ్యూహాన్ని ఖరారు చేయనుంది.

రికార్డుల ప్రక్షాళనకు స్పెషల్ డ్రైవ్

జిల్లాలో రికార్డుల ప్రక్షాళనకు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. జిల్లాలోని 31 మండలాల్లోని 565 రెవెన్యూ గ్రామాల్లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని సర్వే నిర్వహిస్తారు. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ రెవెన్యూ డివిజన్లలో కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ఇటీవల రైతు సమగ్ర సర్వే సందర్భంగా 9లక్షల ఎకరాలు సాగులో ఉన్నట్లు చూపించారు. ఈ లెక్కలన్నీ వచ్చే ఏడాది నుంచి అమల్లోకి రానున్న ఉచిత ఎరువుల పథకానికి ఉపయోగపడనుంది. అందుకు భిన్నంగా ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనను చేపట్టనుంది. ఈ కార్యక్రమం ద్వారా నూతన పాస్ బుక్‌లు అందించనున్నారు. ప్రతి మూడు గ్రామాలకు ఓ ఇన్‌చార్జి నియమించి స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టనున్నారు. రైతు సమగ్ర సర్వేకు సంబంధించి అది ఉచిత ఎరువుల పథకానికి ఉపయోగపడుతుండగా ఆ సమాచారానికి రెవెన్యూ రికార్డులో ఉన్న సమాచారానికి పొంతన ఉండటం లేదు. 60వేల ఎకరాల్లో మాత్రమే తోటలు ఉన్నట్లు సర్వేలో తేలింది. అయితే హర్టికల్చర్ అధికారుల వద్ద రికార్డులు చూస్తే 1లక్షా 50వేల ఎకరాల వరకు తోటలు ఉన్నాయి. ఈ విధంగా భిన్నమైన లెక్కలు ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి సెంట్ భూమిని రికార్డులో భద్రపరిచేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. బ్యాంకులో ఉన్న పాస్ బుక్‌లో భూమి అధికంగా కనిపిస్తుండగా వాస్తవంగా అంత భూమి కనిపించడం లేదు. దీంతో కూడా బ్యాంకు రుణాల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. కలెక్టరేట్‌లోని రికార్డుల్లో ఉన్న రైతుల లెక్కలకు, వ్యవసాయ శాఖ లెక్కలకు తేడాలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు నల్లగొండ జిల్లాలో నాలుగున్నర లక్షల మందిని చూపిస్తుండగా, రైతు సమగ్ర సర్వేలో మూడున్నర లక్షల మంది లెక్కల్లోకి వచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం ఏడున్నర లక్షల మంది ఉన్న నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో ఉన్న రైతుల లెక్కల్లో కూడా గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వ భూములు, ప్రైవేటు ఎంత అనేది లెక్క తేల్చడం కోసం నూతన విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తోంది.

ప్రతి రెవెన్యూ గ్రామంపై దృష్టి

నల్లగొండ జిల్లాలో 565 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి రెవెన్యూ గ్రామంపై అధికార యంత్రాగం దృష్టి సారించి భూముల లెక్కలు తేల్చనున్నారు. సంక్షేమ పథకాల కోసం చేసిన లెక్కలకు తాజాగా నిర్వహించే సర్వేకు భిన్నమైనది. భూముల క్రయ, విక్రయాల్లో తేడాలు లేకుండా ఉండేందుకు, వివాదాలు లేకుండా చేయడం, భవిష్యత్‌లో ప్రతీసారి సర్వే కోసం ఆ శాఖ చుట్టూ తిరగకుండా ఉండేందుకు రికార్డులను పకడ్బందీ చేయనున్నారు. త్వరలో సర్వే తేదీలను ప్రభుత్వం ప్రకటించనుంది. 15 రోజుల పాటు జరిగే ఈ సర్వేలో గ్రామస్థులు, రైతు సంఘాలు భాగస్వామ్యం కానున్నాయి.

సర్వేను ఆధునిక, సాంకేతిక పరికరాలతో నిర్వహించనున్నారు. అందుకు పలు ఏజెన్సీల సహకారం కూడా అధికారులు తీసుకోనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పట్టాదారు పాస్ పుస్తకాలు, పహాణీలు గందరగోళంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా ప్రొఫార్మాలు రూపొందించి వివరాలు సేకరించనున్నారు. ప్రతి భూమికి ప్రత్యేక నెంబర్‌ను కేటాయించి అవసరమైతే వాటికి హద్దురాళ్లు పాతనున్నారు. సర్వే పూర్తయ్యాకే కొత్త పాస్ పుస్తకాలు ఇస్తారు. గ్రామ స్థాయిలో ఉన్న రికార్డులే సీసీఎల్‌ఏ దగ్గర ఉండాలని, ప్రతి మార్పును ఆన్‌లైన్‌లో భద్ర పరచాలని, రికార్డులో మార్పులు చేయగానే రైతులకు ఎస్ఎంఎస్ రూపంలో పంపించేందుకు కూడా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మొత్తానికి ప్రభుత్వం వరుసగా నిర్వహిస్తున్న సర్వేలు చివరికి ఏ మేరకు రైతులకు ప్రయోజనం చేకూరుస్తాయో భవిష్యత్‌లో తేలనుంది.



కవి మేరెడ్డికి తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం

నల్లగొండ విద్య: కవి, రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డికి 2016 సంవత్సరానికి గాను తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం లభించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి.సత్తిరెడ్డి లేఖ ద్వారా సమాచారం అందించారు. సృజనాత్మక సాహిత్య విభాగంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుంచి ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెలలోనే జరగనున్న కార్యక్రమంలో మేరెడ్డిని సన్మానించి సత్కరించనున్నారు. గతంలో మేరెడ్డి యాదగిరిరెడ్డి రచనలకు అక్కినేని నాగేశ్వర్‌రావు లిటరసీ అవార్డ్, గోల్డ్ మెడల్, వంగూరి ఫౌండేషన్ అమెరికా అంతర్జాతీయ కథా పురస్కారం, తేజ సంస్థ నానీల పురస్కారాలు లభించాయి. వృత్తి పరంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఆయనకు దక్కాయి. మేరెడ్డికి కీర్తి పురస్కారం లభించడంపట్ల డాక్టర్ నోముల సత్యనారాయణ, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కూరెళ్ల విఠలాచార్య, బైరెడ్డి కృష్ణారెడ్డి, పున్న అంజయ్య, ఎలికట్టె శంకర్, రాములు, పలువురు సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

ఆర్టీసీకి కలిసొచ్చిన రాఖీ

నల్లగొండ డివిజన్‌కు రూ.15 లక్షల ఆదాయం

సూర్యాపేట డివిజన్‌కు రూ.13 లక్షలు

(నల్లగొండ అర్బన్)



టీఎస్ ఆర్టీసీకి రాఖీ పౌర్ణమి కలిసొచ్చింది. పండుగను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు అదనపు బస్సు సర్వీసులు నడిపారు. రాఖీ పర్వదినం సందర్భంగా నల్లగొండ డివిజన్ పరిధిలోని నాలుగు డిపోల్లో సోమవారం అదనంగా రూ.15 లక్షల ఆదాయం సమకూరింది. సాధారణ రోజుల్లో రూ.45 లక్షల నుంచి రూ.46 లక్షల మధ్య ఆదాయం వచ్చేది. రాఖీ పౌర్ణమి రోజు రూ.60 లక్షల ఆదాయం సమకూరింది. సూర్యాపేట డివిజన్‌కు అదనంగా రూ.13 లక్షల ఆదాయం వచ్చింది. ఈ డివిజన్‌లో సాధారణ రోజుల్లో రూ.32 లక్షల ఆదాయం వచ్చేది. రాఖీ సందర్భంగా రూ.45 లక్షలు సమకూరాయి. జిల్లాల విభజన తర్వాత ఆర్టీసీని రెండు డివిజన్లుగా ఏర్పాటు చేశారు. నల్లగొండ, సూర్యాపేట డివిజన్లు కొనసాగుతున్నాయి. నల్లగొండ డివిజన్ పరిధిలో నాలుగు డిపోలు నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నార్కట్‌పల్లి ఉన్నాయి. సూర్యాపేట డివిజన్ పరిధిలో మూడు డిపోలు సూర్యాపేట, కోదాడ, యాదగిరిగుట్ట డిపోలు ఉన్నాయి. రెండు డివిజన్లు నల్లగొండ రీజనల్ మేనేజర్ పరిధిలో పని చేస్తున్నాయి. రాఖీ పండుగ ముందు వరుసగా మూడు రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ప్రయాణికుల రద్దీ కూడా పెరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులకు రద్దీ రూట్లలో అదనపు బస్సు సర్వీసులు, నల్లగొండ-హైదరాబాద్ నాన్ స్టాప్ బస్ సర్వీసులు అధికం నడిపారు. అంతేగాక స్పెషల్ సర్వీసులు సైతం నడిపారు. దీంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే అధికంగా ప్రయాణించారు. ప్రైవేట్ వాహనాల చార్జి అధికంగా ఉంటుండటంతో ఎక్కువ మంది ఆర్టీసీ వైపే మొగ్గు చూపారు.

నల్లగొండ డిపోలో...

నల్లగొండ డివిజన్ పరిధిలోని నల్లగొండ డిపోలో సాధారణ రోజుల్లో రూ.15 లక్షల నుంచి రూ.16 లక్షల మధ్య ఆదాయం వచ్చేది. రాఖీ సందర్భంగా ఈ డిపోలో రూ.22 లక్షల ఆదాయం వచ్చింది. అదనంగా రూ.7 లక్షలు సమకూరాయి. ఈ డిపోలో 112 ఆర్టీసీ బస్సులు, 34 అద్దె బస్సులు నడుస్తున్నాయి. సాధారణ రోజుల్లో ఈ డిపో బస్సులు 60 వేల కి.మీ. తిరుగుతాయి. రాఖీ రోజు మాత్రం 72 వేల కి.మీ. తిరిగి ప్రయాణికులను గమ్యాలకు చేరవేశాయి.

మిర్యాలగూడ డిపో: ఈ డిపోలో సాధారణ రోజుల్లో రూ.14 లక్షల ఆదాయం వచ్చేది. రాఖీ సందర్భంగా రూ.18.50 లక్షలు ఆదాయం లభించింది. అదనంగా రూ.4.50 లక్షలు సమకూరాయి. డిపోలో 122 బస్సులు నడుస్తున్నాయి. సాధారణ రోజుల్లో సుమారు 49 వేల కిలో మీటర్లు తిరిగే బస్సులు పండుగ రోజు 55 వేల కిలోమీటర్లు తిరిగాయి.

దేవరకొండ డిపో : ఈ డిపోలో సాధారణ రోజుల్లో రూ.12 లక్షల ఆదాయం వచ్చేది. పండుగ రోజు రూ.16 లక్షల ఆదాయం సమకూరింది. అదనంగా రూ.4 లక్షలు లభించాయి. ఈ డిపోలో 108 బస్సులు ఉన్నాయి. మామూలు రోజుల్లో 40 వేల కి.మీ.లు ప్రయాణిస్తుండగా, రాఖీ రోజు 47 వేల కి.మీలు నడిచాయి.

నార్కట్‌పల్లి డిపో: ఈ డిపోలో రోజువారీ ఆదాయం రూ.5 లక్షలు. రాఖీ సందర్భంగా రూ.7.90లక్షలు సమకూరాయి. అదనంగా రూ.2.90 లక్షలు వచ్చాయి. డిపోలో 58 బస్సులు ఉండగా, నిత్యం 20 వేల కి.మీ.లు ప్రయాణిస్తున్నాయి. రాఖీ రోజు 26 వేల కి.మీ.లు ప్రయాణించాయి.

సూర్యాపేట డిపో: సూర్యాపేట డివిజన్ పరిధిలోని సూర్యాపేట డిపోలో రోజువారీ ఆదాయం రూ.11 లక్షలు. రాఖీ సందర్భంగా ఈ డిపోలో రూ.18.50లక్షల ఆదాయం వచ్చింది. రూ.7.50లక్షలు అదనంగా సమకూరాయి. ఈ డిపోలో మొత్తం 119 బస్సులు నడుస్తున్నాయి.

కోదాడ డిపో : ఈ డిపో రోజువారీ ఆదాయం రూ.9.50లక్షలు. రాఖీ రోజు రూ.14.50 లక్షల ఆదాయం వచ్చింది. రూ.4.50లక్షలు అదనపు సమకూరాయి. ఈ డిపోలో మొత్తం 94 బస్సులు ఉన్నాయి.


యాదగిరిగుట్ట డిపో: ఈ డిపోలో సాధారణ రోజుల్లో రూ.11 లక్షల ఆదాయం వచ్చేది. రాఖీ రోజు రూ.14.87 లక్షల ఆదాయం వచ్చింది. అదనంగా రూ.3.87లక్షల ఆదాయం సమకూరింది. ఈ డిపోలో 113 బస్సులు నడుస్తున్నాయి.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు)
(115.94 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 327 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 621 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 778.10 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.50 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 2.09 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 316 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 1080 క్యూసెక్కులు

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.5 అడుగులుగా నమోదైంది.

ప్రభుత్వ విద్యకు జై

- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య
- ఉచిత అడ్మిషన్లు, పుస్తకాలు..
- ఫలించిన ప్రభుత్వ వ్యూహం
- ఉమ్మడి జిల్లాలోని 29 కళాశాలల్లో పెరిగిన 1,432 మంది విద్యార్థులు
- కళాశాలలను వేధిస్తున్న అధ్యాపకుల కొరత

(కోదాడ)

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, కేజీ టు పీజీ ఉచిత విద్యకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రభుత్వ కళాశాలలో చేరే ఇంటర్ విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లు, పుస్తకాలు అందజేయనున్నట్లు గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాక అడ్మిషన్ ఫీజు కూడా రద్దు చేసింది. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో చేరే పేద విద్యార్థులకు, పదో తరగతి వరకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసింది. అదే తరహాలో ప్రభుత్వ కళాశాలలో చేరే ఇంటర్ విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లు, పుస్తకాలను ఇచ్చింది. దీంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరినట్లయింది. అందుకు ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న 29 ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్యను నిదర్శనంగా చెప్పవచ్చు. జిల్లాలోని 29 కళాశాలలో గత సంవత్సరం పోల్చితే ఈ విద్యా సంవత్సరంలో 1,432 మంది విద్యార్థులు అదనంగా చేరినట్లు సమాచారం. విద్యార్థులు ఇంటర్‌లో చేరేందుకు ఇంకా రెండు రోజుల సమయం ఉంది. ఈ నేపథ్యంలో కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య ఇంకొంత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందనటానికి విద్యార్థుల సంఖ్య పెరగటమే నిదర్శనమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను నింపితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని వారు సూచిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 29 కళాశాలలు.. 9,733 మంది విద్యార్థులు

ఉమ్మడి జిల్లాలో గత సంవత్సరం మొదటి సంవత్సరంలో 8,301 మంది విద్యార్థులు చేరారు. ఈ విద్యాసంవత్సరం(2017-18)లో ఇప్పటికే 9,733 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకున్నారు. ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది. నల్లగొండ జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా గత సంవత్సరం 4,494 మంది విద్యార్థులు చేరగా, ఈ సంవత్సరం 5,388 మంది విద్యార్థులు చేరారు. సూర్యాపేట జిల్లాలో 7 కళాశాలలు ఉండగా గత సంవత్సరం 1607 మంది చేరగా, ఈ సంవత్సరం 1995 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకున్నారు. యాదాద్రి జిల్లాలో గత సంవత్సరం 2,200 మంది చేరగా, ఈ సంవత్సరం 2,350 మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరారు. కాగా గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం మూడు జిల్లాల్లో కలిపి 1,432 మంది అదనంగా చేరినట్లు అయ్యింది.



కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఫలించిన ప్రచారం లక్ష్యం

ప్రభుత్వం వేసవిలో కళాశాలల అధ్యాపకులను ప్రైవేటు తరహాలో ఇంటింటి ప్రచారం నిర్వహించింది. పేద విద్యార్థులకు అడ్మిషన్, పరీక్ష ఫీజు, పుస్తకాలపై ఖర్చు ఉండదని, ఆర్థిక భారం లేకుండా ఇంటర్ విద్యను పూర్తి చేసుకోవచ్చునని విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు తెలియజేసింది. దీంతో జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల వైపు మొగ్గుచూపినట్లు అధ్యాపకులు పేర్కొంటున్నారు. అంతేకాక ప్రైవేటు కళాశాలలో అందని ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇంటర్ విద్య పూర్తయ్యాక సర్టిఫికెట్స్ ఇవ్వటంలో విద్యార్థులను యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుండటంతో వారు ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు సుముఖత చూపుతున్నట్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం కాంట్రాక్టు అధ్యాపకులకు స్వస్తి పలికి, పూర్తిస్థాయి అధ్యాపకులు నియమిస్తే ప్రభుత్వ కళాశాలలకు పూర్వవైభవం వస్తుందని, అందరికీ ఉన్నత విద్య లక్ష్యం నెరవేరుతుందని వారు అంటున్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

శాస్త్రోక్తంగా సంప్రోక్షణ పూజలు.. నిత్యారాధనలు

- యాదాద్రి క్షేత్రపాలకుడికి వైభవంగా ఆకుపూజ
- ఉదయం 9 గంటల నుంచి స్వామి దర్శనాలు
- నిత్య ఆదాయం రూ.2.24 లక్షలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, పాతగుట్ట ఆలయం, కొండపైన శివాలయంలో మంగళవారం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం సంప్రోక్షణ పూజలు నిర్వహించి నిత్య పూజలు చేపట్టారు. చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసిన సంగతి తెలిసిందే.. ఉదయం 4 గంటలకు ఆలయాల్లో వేదమంత్రాలతో పుణ్యాహవాచన పూజలు చేసిన అర్చకులు ప్రధానాలయం, బాలాలయం, రామానుజ కూటమి, ప్రసాదాల తయారీ విభాగం, బ్రాహ్మణ సత్రం, అన్నదాన సత్రం, దేవస్థానంలోని అన్ని విభాగాలను శుద్ధి మంత్రాలతో సంప్రోక్షణ చేశారు. అనంతరం స్వామికి నిత్యారాధనలు సంప్రదాయరీతిలో చేపట్టారు. స్వయంభువులను ఆస్థాన పరంగా ఆరాధించి బాలాలయ కవచ మూర్తులను హారతి నివేదనలతో కొలిచారు. ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించి తులసి దళాలతో అర్చనలు చేశారు. సుదర్శన హోమం జరిపి నిత్య కల్యాణ వేడుకలకు తెర తీశారు. స్వామి, అమ్మవార్లను గజవాహన సేవలో తీర్చిదిద్ది ఊరేగించి కల్యాణ తంతు నిర్వహించారు. ఆదేవిధంగా శివాలయంలో స్మార్త పద్ధతిలో పూజలు చేపట్టి నిత్యవిధి కైంకర్యాలను నిర్వహించారు.

ఉదయం 9 గంటల నుంచి స్వామి దర్శనాలు

చంద్రగ్రహణం కారణంగా ఆలయంలో సంప్రోక్షణ పూజలు చేపట్టిన పూజారులు ఉదయం 9 గంటల నుంచి భక్తులకు స్వామి దర్శనాలు కల్పించారు. భక్తులు బాలాలయంలో స్వామి ఆర్జిత సేవోత్సవాలు కల్యాణోత్సవం, సత్యనారాయణస్వామి వ్రతాలు, అష్టోత్తర పూజలు, వెండి జోడుసేవోత్సవాలలో కుటుంబసమేతంగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆదేవిధంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర పరిరక్షణ సమితి అధ్యక్షుడు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా స్వామి చెంత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులను అందజేశారు. అనుబంధ ఆలయమైన పాతగుట్ట ఆలయంలో ఉదయం 4 గంటలకు సంప్రోక్షణలు చేసి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. స్వయంభువులకు అభిషేకం, అర్చనలు చేసి నిత్యకల్యాణోత్సవ పర్వాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి.



బాలాలయంలో సంప్రోక్షణ పూజలు నిర్వహిస్తున్న పూజారులు

ఆంజనేయ స్వామికి ఘనంగా పూజలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహుడి ఆలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజా పర్వాలు వైభవంగా జరిగాయి. పుష్కరిణి వద్ద గల ఆంజనేయస్వామిని అర్చకులు వేదమంత్రాలతో పంచామృతాలతో అభిషేకించి సిందూరం, వివిధ రకాల పూలమాలలతో అలంకరించారు. వేయి తమలపాకులతో సహస్రనామార్చనలు చేశారు. వడపప్పు, పానకం, బూరెలు నివేదించి భక్తులకు పంచిపెట్టారు. కొండపైన వానరాలకు అరటి పండ్లను ఆహారంగా ఇచ్చారు. ఆదేవిధంగా పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామికి విశేష పూజలు కొనసాగాయి. స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.2,24,477 రూపాయల ఆదాయం సమకూరింది.



గజవాహన సేవ నిర్వహిస్తున్న అర్చకులు



ఆలయంలో అష్టోత్తర పూజలలో పాల్గొన్న భక్తులు



ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డ్రగ్స్‌ను అరికట్టేందుకు విద్యార్థులు పాటు పడాలి : ఎస్ఎఫ్ఐ

వలిగొండ : డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్‌ను రూపుమా పేందుకు విద్యార్థులు పాటు పడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడ్డుపల్లి వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్‌ను పారదోలడంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాలు మద్యపానానికి బాని సలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని మద్యాన్ని కూడా ప్రభుత్వం నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వేముల జైపాల్, గర్దాసు మనోహర్, వేముల నాగరాజు, పవన్, జ్యోతి, రమేష్, వంశీ పాల్గొన్నారు.

ఆడపిల్లలను కాపాడుకోవాలి : ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

వలిగొండ : సమాజంలోని ఆడపిల్లలను కాపాడుకో వాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఫహిల్‌మాన్‌పురం, రెడ్లరేపాక, పులిగిల్ల, వెల్వర్తి, కేర్చిపల్లి, మొగిలిపాక, తుర్కపల్లి (ఎం), అరూరు, గురునాథ్‌పల్లి, వేములకొండ, గొల్లెపల్లి, గోకారం, సంగెం గ్రామాల్లోని లబ్ధి దారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు ఒక గిఫ్టు ప్యాకెట్‌ను ఎమ్మెల్యే స్వయంగా వారి ఇండ్ల వద్దకు వెళ్లి అందచేశారు. ఈసందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ దేశంలో ఆడపిల్లల సంఖ్య నానాటికి తగ్గి పోతుందని, ఆర్థికంగా లేని కొందరు ఆడపిల్లలను



చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భారంగా భావించి భూమిపైకి రాకుండా భ్రూణహత్యలు, అమ్ముకోవడానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదింటి యువతుల వివాహానికి చేయూత ఇవ్వ డానికే సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టా రని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరాముల నాగ రాజు, జడ్పీటీసీ మొగుల్ల శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ గంగ ధారి రాములు, మత్స్యగిరి దేవస్థాన కమిటీ చైర్మన్ తుమ్మల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వాకిటి అనంత రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం బాస్కర్ రెడ్డి,తహసీల్దార్ యాదయ్య, నాయకులు యుగేందర్ రెడ్డి, పవన్‌కుమార్, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్‌స్టౌవ్ అందజేస్తున్న లబ్ధిదారులు

ఉచితంగా గ్యాస్ స్టవ్ అందజేత

వలిగొండ : మండల పరిధి గొల్లెపల్లి గ్రామానికి చెందిన సింగపాక గోపాల్ ఇటీవల చనిపోయాడు, ఆతడి భార్య గతం లో మరణించింది. వీరి పిల్లలు శ్రీవిద్య, నిష్మశ్రీలు నానమ్మ వద్ద ఆశ్రమం పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి టీఆర్ఎస్ నాయకులు గూడూరు శివశాంతిరెడ్డి సహకా రంతో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి గ్యాస్ అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, జడ్పీటీసీ మొగుల్ల శ్రీనివాస్, సర్పంచ్ వడిచర్ల భిక్షమయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్‌రెడ్డి, నాయకులు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న కార్యకర్తలు

కేసు నమోదు

వలిగొండ : మండల పరిధి సంగెం గ్రామానికి చెందిన పొట్ట లక్ష్మయ్య కుమా రుడు మహేశ్ అదే గ్రామానికి చెందిన దుబ్బ చంద్రయ్య కుమార్తె స్వప్న గతంలో ప్రేమించుకున్నారు. ప్రేమవ్యవహారం విఫల మవడంతో స్వప్న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, గత జూన్‌లో కేసు నమోదైంది. మహేశ్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ చేయగా బెయిల్‌పై బయటకు వచ్చాడు. స్వప్నను వివాహం చేసుకోవాలని అబ్బాయి ఇంటి ముందు అమ్మాయి కుటుంబ సభ్యులు పలుమార్లు వెళ్లడం ఒత్తిడి చేయడం మొద లుపెట్టారు. మంగళవారం గ్రామ పంచా యతీ కార్యాలయం వద్దకు మహేశ్ కుటుం బసభ్యులను పిలిపించి అమ్మాయి తరపున బంధువులు వారిని గదిలో వేసి నిర్బంధిం చారు. పోలీసులు వస్తున్న సమాచారం తెలు సుకుని వదిలేశారు. అకారణంగా నిర్బంధిం చిన అమ్మాయిని, ఆమె తరపున బంధువు లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్త న్నట్టు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్లాస్టిక్ తోరణాలు నిషేధించాలి

చౌటుప్పల్ టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ తోరణాల ఏర్పాటును నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్య దర్శిని సామాజిక కార్యకర్త తాళ్ల యాదగిరి గౌడ్ కోరారు. ఈ మేరకు ఎస్‌పీ సింగ్‌కు మెయిల్ ద్వారా కోరారు. ప్లాస్టిక్ తోరణాలు ఎక్కడపడితే అక్కడపడిపోవడంతో జాతీయ పతాకాలను అవమానించినట్లు అవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ తోరణాలు మూగజీవాలు తిన మృత్యువాతపడుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ స్థానంలో కాగితాలతో తయారుచేసిన తోరణాలను ఉపయోగించే విధంగా అధికా రులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈ నెల 4 నుంచి 6వరకు బుకింగ్ చేసుకున్నా వారికి బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - గౌతమ్‌నంద
శ్రీనివాస - ఫిదా

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : నక్షత్రం

బంగారు తెలంగాణలో భాగస్వామ్యం కావాలి

సంస్థాన్‌నారాయణపురం: బంగారు తెలంగాణ నిర్మాణంలో అన్నివర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గండమల్లసతీష్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలో టీఆర్ఎస్వీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందాల న్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమన్నారు. అందుకు సీఎం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే కుల వృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. సమావేశ ంలో నాయకులు గడగోటి మధుసూదన్, బొల్లమోని శ్రీకాంత్, గుండమల్ల అనంద్‌బాబు, నెత్తి కండ్లసైదులు, కొప్పు అనిల్, పొనుగోతు విక్రమ్, కరంటోతు సిద్దు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

పార్టీ పటిష్ఠతకు కార్యకర్తలు కృషిచేయాలి : బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళ వారం మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో చింతల రామకృష్ణ, ఎన్నం శివకు మార్, నోముల గణేష్, జి.లాలయ్య, గంగిడి ప్రతాప్‌రెడ్డి, వెంక ట్‌రెడ్డి, కొంతం శంకర్, రచ్చ సత్యనారాయణ పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడిగా బిక్షపతి

చౌటుప్పల్ రూరల్: భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఉబ్బు బిక్షపతి నియమితు లయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆశోక్ ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. తన నియమాకానికి సహకరించిన నాయ కులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా

చౌటుప్పల్ టౌన్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు ఊదరి మహేష్, ఎర్ర శంకర్, ఆరుట్ల నర్సింహ్మా, యాదయ్య, ముత్యాలు, బాబు, శ్రీనివాస్ , స్వామి, శంకర్ పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డితో టీడీపీ నాయకులు

రేవంత్‌రెడ్డిని కలిసిన టీడీపీ నాయకులు

సంస్థాన్‌నారాయణపురం: సంస్థాన్‌నారాయణపురం. చౌటు ప్పల్ మండలాలకు చెందిన టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు కుందారపు యాదయ్య, ఎండీ హన్నుబాయిలు మంగళవారం టీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని కలిసారు. అదే విధంగా జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి సందీప్‌రెడ్డిలను కలిశారు. కార్యక్రమంలో నాయకులు చెన్నగొని అంజయ్యగౌడ్, దొనూరి శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న ప్రభుత్వాలు'

సంస్థాన్‌నారాయణపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నాయని సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు కే లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు పెట్టుబడులు డబ్బులు జమచేస్తారని నేడు కొత్తపాట పడుతున్నారని దుయ్య బట్టారు. ప్రజా సంఘాలను బలోపేతం చేయలన్నారు. సమావే శంలో మండల కార్యదర్శి బచ్చనగోని గాలయ్య, నాయకులు మంచాలసైదులు, వీరమళ్ళ యాదయ్య, కట్ట శంకరయ్య, బజన తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం గ్రామాలకు ఇచ్చిన నిధులు శూన్యం

● జిట్టా బాలకృష్ణారెడ్డి

వలిగొండ : గ్రామాల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులు మినహా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది శూన్యమని యువ తెలం గాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి ఆరోపించారు. మంగ ళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, బంగారు తెలంగాణ అంటే గ్రామాలు మురికి కూపంగా మారడమా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ తన ఫౌంహౌజ్ సమీపంలోని గ్రామాలు కేశవాపురం, లక్ష్మాపురం 25కోట్లు అభివృద్ధికి కేటా యించి మా భువనగిరి నియోజకవర్గానికి నిధులు ఇవ్వకపో వడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పాపమేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 12న యువ తెలంగాణ ఆధ్వర్యంలో చేపట్టబోయే 'మన ఊరు మన బాధ్యత' కార్యక్రమాన్ని రాజ కీయ పార్టీలకతీతంగా విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, చిలుకూరి సత్తిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కుశంగుల రాజు, నాయ కులు గూడూరు యాదిరెడ్డి, రవూఫ్, శ్రీను కొండోజు సత్తయ్య, నానంచర్ల రమేష్, కంకర్ల శ్రీను, సత్యనారాయణ, నర్సింహ తది తరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి



"ఆటపై మక్కువ.. నేర్చుకోవాలనే తపన.. అంతర్జాతీయ స్థాయికి ఎదగాలనే లక్ష్యం ఆ బాలికను విజయతీరం చేరుస్తున్నాయి. ఆమె రాకెట్ పట్టిందంటే చాలు మెడల్ కొట్టాల్సిందే. ప్రతి టోర్నీలోనూ విజయం సాధించాల్సిందే. అనతికాలంలోనే తన ప్రతిభతో సత్తాచాటిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి మంత్రి నవ్యారావు. సైనానెహ్వాల్, గుత్తా జ్వాల స్ఫూర్తిగా పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయిలో ఎక్కడ టోర్నమెంట్స్ నిర్వహించినా పాల్గొని విజయాలు సొంతం చేసుకుంటోంది. ఇటీవల మలేషియా స్టూడెంట్ అంతర్జాతీయ ఒలంపిక్స్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్‌కైవసం చేసుకుంది. నవ్యారావు క్రీడా నైపుణ్యంపై ప్రత్యేక కథనం.."

● భూదాన్‌పోచంపల్లి

నవ్య

బ్యాడ్మింటన్‌లో మేటి



సెయింట్ మేరీస్ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో బీటెక్ చదువుతోంది. నవ్య తండ్రి తాతారావు సాంఘిక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో ఏఈగా పనిచేసి రిటైర్ అయ్యారు. తన కుమార్తెలో దాగిఉన్న ప్రతిభను గుర్తించిన తాతారావు నవ్యకు సపోర్ట్‌గా నిలిచారు.

చిన్ననాటి నుంచే

చిన్ననాటి నుంచే నవ్య బ్యాడ్మింటన్‌పై ఆసక్తి చూపేది. తన 8వ ఏట అంతర్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నీలో పాల్గొంది. తర్వాత ఎన్నో టోర్నమెంట్స్‌లో సత్తా చాటింది. జాతీయస్థాయిలో రెండు బంగారు, ఒక కాంస్య పతకం సాధించింది. రాష్ట్ర స్థాయిలో ఆరు బంగారు, ఒక కాంస్య పతకం గెలుపొందింది. జనవరిలో శ్రీలంకలో జరిగిన స్టూడెంట్ ఒలంపిక్స్‌లో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో కాంస్య పతకాలు సాధించింది.

స్టూడెంట్ ఒలింపిక్స్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్

మలేషియాలో జూన్ 30నుంచి జూలై 3వరకు జరిగిన 'స్టూడెంట్ అంతర్జాతీయ ఒలింపిక్స్' పోటీల్లో పాల్గొని తన ప్రతిభ చూపింది. మహిళా విభాగంలో బ్యాడ్మింటన్‌లో పాల్గొని సింగిల్స్‌లో గోల్డ్‌మెడల్, డబుల్స్‌లో సిల్వర్ మెడల్స్ సాధించింది. ఈ విషయంతో దేశంలోని క్రీడాకారుల్లో 30వ స్థానంలో నిలిచింది. తన కెరీర్‌కు మరింత గుర్తింపు వచ్చింది.

నవ్యారావు విజయాల పరంపర




- 2014లో జమ్ముకశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ పోటీల్లో కాంస్య పతకం సాధించింది.
- 2015లో బెంగుళూరులో నిర్వహించిన జాతీయ పోటీల్లో కాంస్య పతకం సాధించింది.
- 2016లో హైదరాబాద్, పూణేలో జరిగిన జాతీయ ఓపెన్‌టూ ఆల్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించింది.
- 2016లో శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకుంది.
- గతంలో ఖమ్మం. ఒంగోలు, శ్రీకాకుళం, విజయవాడ, హైద్రాబాద్ నగరాల్లో నిర్వహించిన జాతీయపోటీల్లో ప్రతిభ కనబర్చింది.
- 2017 జూన్30 నుంచి జూలై 3వరకు మలేషియాలో జరిగిన 'స్టూడెంట్ అంతర్జాతీయ ఒలింపిక్స్' పోటీల్లో పాల్గొని తన ప్రతిభ నిరూపించింది. మహిళా విభాగంలో బ్యాడ్మింటన్‌లో పాల్గొని సింగిల్స్‌లో గోల్డ్ మెడల్, డబుల్స్‌లో సిల్వర్ మెడల్స్ సాధించింది.

చిన్నప్పుడు సరదాగా ఆడిన బ్యాడ్మింటన్‌ను ఇప్పుడు నవ్య తన కెరీర్‌గా మలుచుకుంది. కాకినాడ రూరల్ ఎస్.అచ్యుతాపురం ప్రాంతానికి చెందిన మంత్రి తాతారావు యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని



ప్రోత్సాహం అందిస్తే..



2020లో జరిగే ఒలంపిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించడమే నా లక్ష్యం. ఆర్థిక పరిస్థితుల కారణంగా స్వతహాగా సాధన చేస్తున్నాం. 'నాకు పుల్లెల గోపీచంద్ అకాడమీలో శిక్షణ తీసుకోవాలని ఉంది. అయితే అందుకు తగ్గ ఆర్థిక ప్రోత్సాహం లేదు. ప్రభుత్వం సహకరిస్తే మంచి క్రీడాకారిణిగా పేరుతోపాటు దేశానికి మంచి పేరు తెస్తాను.

- నవ్యారావు, క్రీడాకారిణి

దేశానికి గర్వకారణం

స్టూడెంట్ ఒలంపిక్స్‌లో బ్యాడ్మింటన్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించడం మా కళాశాలకు గర్వకారణం. నవ్యారావు ఒలంపిక్స్‌లో సాధించిన విజయంతో దేశంలోనే 30వ స్థానంలో నిలిచినందుకు సంతోషంగా ఉంది. కళాశాల నుంచి పూర్తి సహకారం అందిస్తాం.

- కేవీకే రావు, సెయింట్ మేరీస్ గ్రూప్ చైర్మన్





శ్రావణమాసంలో పెళ్లిసందడి

ఈ నెలంతా శుభాలే..

- మాసమంతా పండుగలు.. శుభకార్యాలే..
- ఈనెల 13న ఒక్క రోజులో వేలాది వివాహాలు
- కిక్కిరిస్తున్న బంగారు, వస్త్ర దుకాణాలు
- డిమాండ్ పెరిగిన మండపాలు, అలంకరణ, పురోహితులు, వంటవారు

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

శ్రావణ మంటేనే.. శుభకరం.. శ్రవణ నక్షత్రం పౌర్ణమి తిధి రోజున చంద్రు డికి సమీపంలో వచ్చే మాసమైనందున.. ఈ మాసాన్ని శ్రావణ మాసంగా వ్యవహరిస్తారు. ఈ మాసంలో ప్రతిరోజు పండగలు.. శుభకార్యాలే.. చాలా మంది గృహ ప్రవేశాలు.. వివాహాలు, వ్రతాల వంటి కార్యాలు జరుపుకోవడానికి శ్రావణ మాసం కోసం ఎదురుచూస్తుంటారు. ఈ ఏడాది జూలై 23న శ్రావణమాసం ప్రారంభమై.. జూలై 26 నుంచి సుముహూర్తాల్లో పెండ్లీలు జరుగు తున్నాయి. అయితే శ్రావణ పౌర్ణమి తర్వాత ఈనెల 9నుంచి శుభ మూహూ ర్తాలే. ఆగస్టు13 ఆదివారం ఉదయం 10గంటల నుంచి 11గంటల మధ్య బలమైన ముహూర్తమనే విశ్వాసంతో ఆరోజు పెద్దసంఖ్యలో వివాహాలు జరుగనున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఆ ఒక్కరోజు సుమారు 15వేల వివాహాలు జరగనున్నట్లు అంచనా. ఆగస్టులో 9, 11, 12, 13, 16, 17 తేదీల్లోనే వివాహాలకు శుభ ముహూర్తాలున్నాయి. తర్వాత అక్టోబరులో 1,5,6,7 తేదీలు, ఆ తర్వాత నవంబరులో 12, 23, 24, 25, 26, 29 తేదీల్లో వివాహ ముహూర్తాలు ఉన్నట్లు పురోహితులు చెబుతున్నారు.



అన్నింటికీ డిమాండ్

వివాహం అనగానే సంపన్నుల నుంచి సామాన్యుడి వరకు ఉన్నదాంట్లో ఆడంబరంగా జరిపించాలని ముచ్చట పడుతున్నారు. ఆర్థిక స్తోమత లేకున్నా.. అప్పులు చేసి మరి పోటీ పడుతున్నారు. దీంతో శుభలేఖ నుంచి కల్యాణ మండ పాలు.. అలంకరణ, ఫొటోలు, వీడియోలు, పురోహితుల నుంచి బ్యాండ్, సన్నాయి మేళాలు.. వంట వారి వరకు డిమాండ్ భారీగా ఉంటుంది.

ఆకాశాన్నంటిన మండపాల అద్దెలు

కల్యాణ వేడుకలు గ్రామీణ ప్రాంతమైనా.. పట్టణమైనా వారి స్తోమతకు తగ్గట్టు కల్యాణ మండపాల్లో జరిపిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణం, శివారు ప్రాంతాల్లో సుమారు 25పాతిక వరకు కల్యాణ మండపాలు ఉండగా.. ప్రధాన పట్టణాలు చౌటుప్పల్, మోత్కూరు, ఆలేరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, వలిగొండ, రామన్న పేట ప్రాంతాల్లో దాదాపు 200వరకు కల్యాణ మండపాలున్నాయి. ఈ మండ పాలకు వాటి సామర్థ్యం, స్థాయికి తగ్గట్టు రూ.1.50లక్షల నుంచి రూ.25000 వేల వరకు అద్దెటు వసూలు చేస్తుండగా.. డిమాండ్ ఉన్న రోజుల్లో అధికంగా అద్దెలు వసూలు చేస్తున్నారు. కల్యాణ వేదిక, అలంకరణ సామగ్రి ప్రకారం ధరలు నిర్ణయిస్తున్నప్పటికీ ముహూర్తాలు ఎక్కువ ఉన్న రోజుల్లో అలంకరణకు వినియోగించే పూల ధరలు రెట్టింపు ఉంటు న్నందున తమ ధరలు పెంచక తప్పడం లేదని డెకరేటర్స్ చెబుతున్నారు.

ఫొటోలు, వీడియోలూ ప్రియమే

"పెళ్లంటే.. పందిళ్లు.. తప్పట్లు.. తాళాలు.. తలంబ్రాలు" మాత్రమే కాదు జీవితాంతం గుర్తుండి పోయేలా ఫొటోలు, విడియోలూ వీటిలో భాగమై పోయాయి. ప్రస్తుతం వివాహ వేడుక మధుర జ్ఞాపకాలను పదిల పరిచే ఫొటోలు.. వీడియో లకు ఆదరణ పెరిగింది. గతంలో మామాలుగా ఫొటోల వరకే పరిమితమైన వివాహాలు ప్రస్తుతం నిష్ణాతులైన ఫొటోగ్రాఫర్లతో పెళ్లి తంతును చిత్రీకరించుకుంటున్నారు.

బ్యాండ్ కూ డిమాండ్

ఒకే రోజులో ఎక్కువ వివాహాలు ఉంటుండటంతో పురోహి తులు, బ్యాండ్ మేళాల వారితోపాటు వంటవారికి కూడా డిమాండ్ పెరిగింది. దీంతో పురోహితులు, బ్యాండ్ మేళాలు రెండు, మూడు వివాహాలకు హాజరయ్యే విధంగా ప్రణాళి కలు చేసుకున్నారు. దీంతో డిమాండ్ ఎక్కువగా ఉండడంతో అదే రీతిలో చార్జీలు కూడా పెంచక తప్పడంలేదని, వీటితోపాటు వివా హాల ముహూర్తాలు ఎక్కువగా ఉన్న రోజుల్లో ప్రయాణాల కోసం వాహనా లకు కూడా గిరాకీ ఎక్కువ ఉంటోంది. దీంతో ట్రావెల్స్ యజమా నులు సాధారణ రోజుల కంటే వాహనాల కిరాయిలు రెట్టింపుగా వసూలు చేస్తున్నారు.





కిక్కిరిస్తున్న బంగారు, వస్త్రదుకాణాలు



వివాహాల్లో ముఖ్యమైనవి బంగారు ఆభరణాలు.. వస్త్రాలు... గతంలో బంగారు ఆభరణాలు తయారు చేయడానికి స్వర్ణకారుల వద్ద నెలల ముందు ఆర్డర్ ఇచ్చేవారు. కానీ, ప్రస్తుతం రెడీమేడ్ ఆభరణాలు విక్రయించే జ్యూవలరీ దుకాణాలు పట్టణాల నుంచి చిన్నపాటి మండల కేంద్రాల వరకూ వెలిసాయి. దీంతో శ్రావణ మాసపు వివాహ ముహూర్తం కారణంగా జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంతో పాటు చౌటుప్పల్ వంటి పట్టణాల్లో బంగారు ఆభరణాల దుకాణాల్లో సందడి నెలకొంది. అదేవిధంగా వస్త్ర దుకాణాల్లో వధూవరులతోపాటు బంధుమిత్రులతో పెద్ద ఎత్తున వస్త్రాల కొనుగోళ్లతో సందడి నెలకొంది. ఈ ఏడాది వివాహ ముహూర్తాలు పరిమిత తేదీల్లో ఉన్నం దున ఒకే ముహూర్తంలో ఎక్కువ వివాహాలు జరుగుతున్నాయని, గతంలో ఏడాదిలో ఎనిమిది తొమ్మిది మాసాల పాటు ఉండే ముహూర్తాలు మౌఢ్యం పేరుతో నాలుగు, అయిదు మాసాల్లో.. నెలకు 10కంటే ఎక్కువ ఉండడం లేదని, అందుకే ఉన్నపుడే గిరాకీ.. లేనిరోజుల్లో ఉండదని వ్యాపారులు అంటున్నారు.





ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రుల కనీస కర్తవ్యం. భవిష్యత్‌లో పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారైతేనే వారిలో నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుంది. అందుకోసం ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉంది. పిల్లల్లో పోషకాహారలోపం, రక్తహీనతతగ్గించడం, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటునందించాలి. అందుకోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలకోసం కృషి చేస్తోంది.

(కలెక్టరేట్, సూర్యాపేట)

బంగారు బాల్యాన్ని నులిపేస్తోంది..!

- ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందిద్దాం
- జిల్లాలో నులిపురుగుల నిర్మూలనా మాత్రల పంపిణి
- జిల్లాలో 2లక్షల34వేల640 మందికి వేయనున్న మాత్రలు
- అన్ని ఏర్పాట్లు చేసిన వైద్యఆరోగ్యశాఖ
- రేపు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

అపరిశుభ్రతతో నులిపురుగులు



అపరిశుభ్రతతోనే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయి. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయి. చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గోర్లను పెరిగినపుడు వాటిని కత్తిరించుకోవాలి. అలా చేయకపోవడం వల్ల వాటిలో మట్టి చేరి అనారోగ్యానికి కారణమవుతుంది. అదేవిధంగా పరిశుభ్రమైన నీటిని తాగాలి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల నులిపురుగులు వచ్చే అవకాశముంది. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు శుభ్రం చేసుకోవాలి. కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలి. ఆహార పదార్థాలపై ఎల్లప్పుడు మూతలు కప్పి ఉంచాలి.

ఆరోగ్య సమాజ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఆగస్టు 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. జిల్లావ్యా ప్తంగా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 1-19సంవత్సరాలలోపు వయస్సు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలో 2లక్షల34వేల640 మందికి మాత్రలు వేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రలు అందించనున్నారు. అంతేగాక విద్యనభ్యసించని వారికి ఆశావ ర్కర్లు మాత్రలు అందించేవిధంగా చర్యలు చేపట్టారు. ఆగస్టు 10న మాత్రలు వేసుకోని వారికి ఈ నెల 23న మరోసారి మాత్రలు అందించే విధంగా ప్రణాళిక రూపొందించారు.

నులిపురుగుల నిర్మూలన




పిల్లల్లో మూడు రకాల పురుగులు ఉండే అవకాశం ఉంది. ఏలికపాములు, నులిపురుగులు, కొంకిపురుగులు. వీటిని నిర్మూలించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలి. 1-2 సంవత్సరాల వయస్సు కలవారు 200ఎంజి మా త్రను వేసుకోవాలి. మిగతా వారు 400ఎంజి మాత్రను వేసుకోవాలి. భోజనం తర్వాత వేసుకోవచ్చు. మాత్రలు వేసుకున్న ఒక రోజు లేదా రెండు రోజుల్లో నులిపురుగులు ఉన్నట్ల యితే మలవిసర్జన ద్వారా పురుగులు బయటకు వెళ్తాయి. ఈ మాత్రలను దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర వ్యాధులకు మం దులు వాడుతున్న వారు వేసుకోకూడదు. నులిపురుగులు ఉన్న వారికి మాత్రలు వేసుకుంటే వికారం, వాంతులు కావడం జరుగుతుంది. అదేవిధంగా స్వల్పంగా జ్వరం వచ్చే అవకాశముంది. దాని వల్ల భయపడాల్సిన అవసరం లేదు.



చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం(ఫైల్)

నులిపురుగులతో కలిగే అనర్థాలు



నులిపురుగుల వల్ల పిల్లలకు అనేక అనర్థాలు కలుగుతాయి. ముఖ్యంగా 1-19సంవత్సరాల వయసు వారిలో నులిపురుగులు ఉంటే వారిలో అనేక ఆరోగ్య సమస్యలు ఏర్ప డుతాయి. రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలిలేకపోవడం, బలహీనత, కడుపులోనొప్పి, వ్యాధినిరోధక శక్తి తగ్గడం, వికారం, వాంతులు, మలంలో రక్తం, అతిసారంతోపాటు మరికొన్ని ఇబ్బందులు తలెత్తుతాయి.

అన్ని రకాల చర్యలు చేపట్టాం



నులి పురుగుల నివారణకు అవసరమైన మాత్రలు పంపిణీ కార్యక్రమానికి అన్ని చర్యలు చేపట్టాం. 1-19ఏళ్ల వారు ఖచ్చితంగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి. దీంతో చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల పెరుగుతుంది. విద్యపై పిల్లలకు ఆసక్తి పెరుగుతుంది. మాత్రల వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు.

- డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి
ఆర్‌బీఎస్‌కె జిల్లా కోఆర్డినేటర్

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: **ఎ**
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: **డి**
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రొటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: పెరుగుదలకు ప్రొటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I) అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: **బి**

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: **సి**

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: **డి**

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: **బి**

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **696**
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

